

# ఎల్లో సింగం

YELLOW SINGAM




డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 271 | పేజీలు 9 | వేల 4/- | సోమవారం 22 సెప్టెంబర్ 2025


# నేటి నుండి జీఎస్టీ 2.0 అమలు

- పేద, మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట
- సామాన్యునికి సైతం అర్థమయ్యేలా జీఎస్టీ ఉత్తర్వులు
- 11 జీవోలు ఇంగ్లీష్ సహా తెలుగులోనూ జారీ
- తొలిసారిగా తెలుగులో వస్తు, సేవల పన్ను
- జీవో కాపీలను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు నాయుడు
- పాలనను చేరువ చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పం
- చరిత్ర సృష్టించిన వాణిజ్య పన్నుల శాఖ


*చరిత్రలో తొలిసారి, జీవోలు ఇప్పుడు తెలుగులో! పన్నులే కాదు, ప్రజల నమ్మకాలు కూడా మారుతున్నాయి. ఏపీ వాణిజ్య పన్నుల శాఖ జీఎస్టీ 2.0 సంస్కరణలతో – పాలనను పారదర్శకంగా, ప్రజలకు అర్థమయ్యేలా, మాతృభాషలో అందించడమే లక్ష్యంగా ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించిన ఈ మార్పులు, సామాన్యుడి నుంచి వ్యాపారదారుడి వరకూ అందరికీ లాభాలు చేకూర్చేలా రూపొందించబడ్డాయి. ఇది కేవలం పన్నులపై నిర్ణయం కాదు ౹ ఇది ప్రజల భాషలో, ప్రజల కోసం తీసుకున్న పరిపాలనా విప్లవం.*



## నేడు విశాఖకు సీఎం చంద్రబాబు

*ఈ-గవర్నెన్సుపై జాతీయ సదస్సును ప్రారంభించనున్న సీఎం*

*విశాఖ, సెప్టెంబర్ 21(ఎల్లో సింగం):*



విశాఖలో నిర్వహిస్తోన్న 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. సెప్టెంబర్ 22, 23 తేదీల్లో రెండు రోజులపాటు జరిగే సదస్సును ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. "సివిల్ సర్వీస్ అండ్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్" థీమ్‌తో ఈ ఏడాది సదస్సును నిర్వహిస్తున్నారు. వికసిత్ భారత్‌లో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, పౌరసేవలు, అగ్రి-స్టాక్‌వంటి అంశాలపై చర్చించనున్నారు. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్ ఈ సదస్సుకు హాజరై ప్రసంగించనున్నారు. విశాఖలోని నోవోటెల్ హొటల్ వేదికగా జరుగునున్న సదస్సుకు కేంద్రమంత్రి జితేంద్రసింగ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరవుతున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు జాతీయ ఈ-గవర్నెన్స్ అవార్డులను ప్రదానం చేయనున్నారు. ఈ-గవర్నెన్స్‌లో ఉత్తమ ఆవిష్కరణలు, సముద్ర గర్భ కేబుల్స్, డేటా సెంటర్లు, గ్రామీణస్థాయిలో ఈ-గవర్నెన్స్ ఆవిష్కరణలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ-గవర్నెన్స్ కార్యక్రమాలు, సైబర్ సెక్యూరిటీవంటి అంశాలపై చర్చలు జరుగుతాయి. ముగింపు కార్యక్రమంలో 'విశాఖపట్నం డిక్లరేషన్ ఆన్ ఈ-గవర్నెన్స్ 2025'ను ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం విశాఖనుంచి అమరావతి చేరుకోనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. శాసనసభ సమావేశాల్లో పాల్గొంటారు. శాసనసభలో వ్యవసాయరంగంపై లఘుచర్చలో పాల్గొని ప్రసంగించనున్నారు. శాసన సభ ముగిసిన అనంతరం విజయవాడలోని వరుణ్ గ్రూప్ డైమండ్ జూబ్లీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతారు.

## జీఎస్టీ 2.0కి ప్రధాని మోదీకి సెల్యూట్

- ప్రజల కోసం సరళమైన పన్ను విధానం.. బచత్ ఉత్సవానికి నాంది
- 5% పన్నుతో నిత్యావసరాలపై ఊరట.. మధ్యతరగతికి లాభం
- స్వదేశీకి మద్దతు.. 'నాగరిక్ దేవో భవ'కు సీఎం సమర్థన
- జాతీయ అభివృద్ధికి రాష్ట్రాల భాగస్వామ్యం కీలకం: చంద్రబాబు
- ఆత్మనిర్భర్ భారత్‌కు స్వర్ణాంధ్ర మద్దతు!
- ప్రధాని నరేంద్ర మోదీకి ఎక్స్ వేదికగా సీఎం అభినందనలు



## ఆర్డీటీ సేవలకు అండగా రాష్ట్రం

- పేదల ఆశాకిరణం నిలబడేలా చర్యలు: మంత్రి లోకేష్
- సేవలు ఆగవు.. ప్రభుత్వం పూర్తి సహకారం
- ఆర్డీటీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి
- మాంఛో ఫెర్రర్‌కు లోకేష్ భావోద్వేగ గౌరవం



**అమరావతి, సెప్టెంబర్ 21(ఎల్లో సింగం):**

పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్న ఆర్డీటీ (రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్) సేవలు నిరంతరాయంగా కొనసాగేలా చూస్తామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. ఆర్డీటీ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ ఆదివారం మంత్రి నారా లోకేష్‌తో సమావేశమయ్యారు. ఆర్డీటీ సేవలకు కలిగిన అంతరాయం, తదనంతర పరిణామాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లా డుతూ అర్డీటీ అంటే ఒక స్వచ్ఛంద సంస్థ కాదు.. లక్షలాది పేదల బతుకుల్లో వెలుగు నింపిన ఆశా కిరణం అన్నారు. ఆర్డీటీ వంటి మానవతా సంస్థకు తాత్కాలి కంగా ఇబ్బందులు వచ్చాయి. వాటిని శాశ్వతంగా పరిష్కరించి ఆర్డీటీ సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి అన్ని మార్గాలు చూస్తున్నామని, కేంద్రంతో ఇదివరకే సంప్రదించామని, ఆర్డీటీ సేవలు కొనసాగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభు త్వం నుండి పూర్తి సహకారం అందిస్తామన్నారు. తెలుగు ప్రజలతో ఆత్మీయ, మానవతా సేవా బంధం పెనవే సుకున్న ఆర్డీటీని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందన్నారు. తెలుగు ప్రజల పట్ల, తెలుగు భాష పట్ల ఎనలేని ప్రేమ చూపించే మాంఛో ఫెర్రర్ అంటే తనకు ఎంతో అభిమానం అని లోకేష్ తెలిపారు. ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, విద్య, వైద్య, ఉపాధి, ఆర్థిక రంగాల ద్వారా ప్రజలకు ఆర్డీటీ అందించిన అన్ని సేవలూ యథాతథంగా త్వరలోనే కొనసాగించేందుకు పూర్తి స్థాయిలో ప్రయ త్నం చేస్తున్నామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

## జీఎస్టీ 2.0.. ప్రజల కోసం, అభివృద్ధి కోసం!


**- మంత్రి లోకేష్**

**అమరావతి, సెప్టెంబర్ 21(ఎల్లో సింగం):**

ప్రధాని మోదీ దార్శనిక నాయకత్వంలో జీఎస్టీ 2.0 దేశ ఆర్థిక వ్యవస్థలో సరికొత్త శకానికి నాంది పలుకుతోందని విద్య, ఐటీశా ఖల మంత్రి లోకేష్ అన్నారు. నేటి నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వస్తున్న సంద ర్భంగా ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ స్పందిం చారు. మోదీ తెచ్చిన జీఎస్టీ సంస్కరణలు దేశ ఆర్థిక ప్రగతికి ఇంధనంలా పనిచేస్తాయన్నారు. నిత్యావసర వస్తువులు మరింత చౌకగా ప్రతి ఇంటికీ చేరతాయి. ఈ సంస్కరణలు.. మహిళ లు, వినియోగదారులతో పాటు, వ్యాపారాలకు కూడా ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ఒకప్పుటి పన్నుల సాలెగూడు.. నేడు పొదుపు ఉత్సవంగా రూపాంతరం చెందిందన్నారు. ఇప్పుడు ప్రతి ఇంటికి నిజమైన జీఎస్టీ పొదుపు పండుగ వచ్చిందన్నారు. జీఎస్టీ సంస్కరణలు పెట్టుబడులకు ఊతం ఇస్తాయి. పన్నుల భారం తగ్గించి స్థానిక ఉత్పత్తులకు బలం చేకూరుతుం ది. భారతదేశ వృద్ధి పురోగతికి చోదకశక్తిగా పనిచేస్తాయి. స్వదేశీ తయారీ నినాదాన్ని సగ ర్వంగా స్వీకరిద్దామని లోకేష్ పిలుపు ఇచ్చారు.

# నేటి నుండి జీఎస్టీ 2.0 అమలు

- పేద, మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట
- సామాన్యునికి సైతం అర్థమయ్యేలా జీఎస్టీ ఉత్తర్వులు
- 11 జీవోలు ఇంగ్లీష్ సహా తెలుగులోనూ జారీ
- తొలిసారిగా తెలుగులో వస్తు, సేవల పన్ను
- జీవో కాపీలను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు నాయుడు
- పాలనను చేరువ చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పం
- చరిత్ర సృష్టించిన వాణిజ్య పన్నుల శాఖ



**అమరావతి, సెప్టెంబర్ 21(ఎల్లో సింగం):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీఎస్టీ 2.0 కు సంబంధించి తెలుగులో విడుదల చేసిన అన్ని జీవోల బుక్‌లెట్‌ను ఆదివారం ఉండవల్లి తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి, సంబంధిత అధికారులతో రాష్ట్ర పన్నుల విధానం పై సమీక్షించారు. పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో వాణిజ్య పన్నుల శాఖ మొదటిసారిగా జీవోలను తెలుగులో విడుదల చేయడం ప్రారంభించింది. దీనివల్ల సామాన్య ప్రజలు ఇప్పుడు పన్నులకు సంబంధించిన జీవోలను తమ మాతృభాష తెలుగులో సులభంగా చదువుకోగలుగుతారు. ఏదైనా విషయాన్ని మాతృభాషలో చదివినప్పుడు అది సులభంగా హృదయానికి చేరుతుందని చెప్పడం తెలిసిందే. వాణిజ్య పన్నుల శాఖ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయాన్ని ఇరు తెలుగు రాష్ట్రాల్లోని వేలాది మంది వ్యాపారులు, అకౌంటెంట్లు, అధికారులు, ఉద్యోగులు, నిపుణులు అభినందించారని రాష్ట్ర పన్నులు, వాణిజ్య పన్నుల చీఫ్ కమిషనర్ బాబు.ఏ ఒక ప్రకటనలో తెలిపారు.

జీఎస్టీ 2.0 అనేది కేవలం పన్ను సంస్కరణ కాదు.. ఇది ప్రజలే ముందు అనే విధానం. ఇది ఖర్చులను తగ్గిస్తుంది, అనుసరించే విధానాన్ని సులభతరం చేయడంతోపాటు ప్రతి ఇంటిని, రైతులను, విద్యార్థు లను శక్తివంతం చేయడంతోపాటు వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ట్రాక్టర్ల నుండి పాఠ్యపుస్తకాలు, మందుల వరకు ఆదా చేసిన ప్రతి రూపాయి సుస్థిరాభివృద్ధికి దోహదపడుతుంది. ఇది కేవలం పన్ను సంస్కరణ కాదు ఇది ఒక మార్పు..

**భారత ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతం**

సెప్టెంబర్ 21 అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానున్న "జీఎస్టీ 2.0 నెక్స్ట్-జెన్ సంస్కరణలు" భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నాయి. ఈ సంస్కరణల ద్వారా అదనంగా దాదాపు రూ.2 లక్షల కోట్ల ప్రయోజనం లభిస్తుందని అంచనా. 'ప్రజలే ముఖ్యం' అనే విధానంతో తీసుకొచ్చిన ఈ కొత్త జీఎస్టీ విధానం ప్రతి ఇంటికీ, రైతులకు, విద్యార్థులకు, వివిధ రంగాలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. ముఖ్యంగా రాష్ట్ర ప్రజలకు ఈ మార్పు వల్ల రూ.8,000 కోట్ల ప్రయోజనం లభించనుంది.

**సామాన్యులకు ఉపశమనం:**

నిత్యావసర వస్తువులపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలకు ధరల భారం తగ్గింది. వెన్న, నెయ్యి, పనీర్, సబ్బులు, షాంపూ, టూత్‌పేస్ట్, హెయిర్ ఆయిల్, ప్రాసెస్డ్ ఫుడ్, బిస్కెట్లు, కాఫీ వంటి వాటిపై పన్ను తగ్గింది. అలాగే, పాశ్చరైజ్డ్ పాలు, ప్యాకేజ్డ్ పనీర్, బ్రెడ్ వంటి వాటికి జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయింపు లభించింది.

**మధ్యతరగతికి భారీ లాభం:**

ద్విచక్ర వాహనాలు, చిన్న కార్లు, టీవీలు, ఏసీలు, సిమెంట్ వంటి వాటిపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడంతో మధ్యతరగతి వారికి పెద్ద ఊరట లభించింది. అంతేకాకుండా, స్వీట్లు, చాక్లెట్లు, ఐస్ క్రీమ్స్‌పై పన్ను 5 శాతానికి తగ్గింది.

**రైతులకు, కళాకారులకు ప్రయోజనాలు:**

వ్యవసాయ రంగానికి ఉపయోగపడే ఎరువులు, పురుగుమందులు, ట్రాక్టర్లపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. ఇది రైతులకు భారీ సహాయంగా సహాయపడనుంది. అలాగే, చేనేత, చేతివృత్తుల వారిని ప్రోత్సహించడానికి, వారి ఉత్పత్తులైన ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, చేనేత వస్త్రాలపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించారు. దీనివల్ల ఎగుమతులు పెరగడానికి అవకాశం లభిస్తుంది.

**పర్యాటకం, ఆర్థిక వ్యవస్థకు బలం:**

సేవా రంగం, హోటల్ వసతులపై జీఎస్టీ తగ్గించడం వల్ల హోటల్ ఛార్జీలు తగ్గుతాయి, తద్వారా పర్యాటక రంగానికి ప్రోత్సాహంగా ఉంటుంది.. ధరలు తగ్గడం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, మీఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు) రంగానికి, ఉపాధి కల్పనకు బలం చేకూరుస్తుంది. ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టి, కొన్ని ప్రాణ రక్షక మందులు, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీని తొలగించారు. ఈ సంస్కరణల వల్ల వినియోగదారులకు రూ.1 లక్ష కోట్ల వరకు పొదుపు అవుతుందని అంచనా వేయటం జరిగింది..

**రాష్ట్రానికి దక్కనున్న ప్రయోజనాలు:**

ఆరోగ్యకర, సుసంపన్న, సంతోషకరమైన సమాజాన్ని సాధించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య సాధనకు జీఎస్టీ 2 సంస్కరణలు దోహదం చేస్తాయి. ప్రభుత్వం నిర్దేశించిన 10 మార్గదర్శక సూత్రాలైన పేదరికం లేని సమాజం, జనాభా నిర్వహణ ఢ మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యం ఢ ఉపాధి, నీటి భద్రత, రైతు సంక్షేమం, ప్రపంచస్థాయి లాజిస్టిక్స్ అభివృద్ధి, ఇంధన వినియోగంలో ఖర్చు తగ్గింపు, చేతి వృత్తుల అభివృద్ధి, స్వచ్ఛ ఆంధ్ర, డీప్ టెక్ సాంకేతికత వినియోగం వంటి సూత్రాల సాధనకు ఈ సంస్కరణలు తోడ్పడతాయని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు ఏ ఆ ప్రకటనలో తెలిపారు.

## స్వర్ణ నారావారిపల్లికి జాతీయ గౌరవం

- 1600 ఇళ్లకు 45 రోజుల్లో సోలార్ ప్యానెల్లు
- పర్యావరణానికి మిత్రుడై స్కోచ్ గోల్డ్ సాధన
- చిన్న గ్రామం.. పెద్ద గౌరవం!
- సీఎం చంద్రబాబు అభినందనలు

**అమరావతి, సెప్టెంబర్ 21(ఎల్లో సింగం):** స్వర్ణ నారావారిపల్లి ప్రాజెక్టు ప్రతిష్టాత్మక స్కోచ్ గోల్డెన్ అవార్డు సాధించింది. ప్రతీ ఇంటికీ సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకున్న గ్రామంగా అవార్డు దక్కించుకుంది. కేవలం 45 రోజుల వ్యవధిలోనే మొత్తం 1600 ఇళ్లకు సోలార్ రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ వెలుగులు నింపారు. కర్బన ఉద్గారాల తగ్గింపులో భాగంగా హరిత స్వర్ణాంధ్ర లక్ష్యంగా ప్రారంభించిన ప్రాజెక్టులో ఉచితంగా ప్రతీ ఇంటికీ సోలార్ రూఫ్‌టాప్‌ను ఏర్పాటు చేశారు. మొత్తం 3396 కిలోవాట్ల సామర్థ్యంతో ఏడాదికి 4.89 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి



కానుంది. రూ.3.39 కోట్ల రూపాయల విద్యుత్ సోలార్ రూఫ్‌టాప్ ద్వారా ఉత్పత్తి కానుంది. ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా స్వర్ణ నారావారిపల్లి ప్రాజెక్టు ద్వారా సౌరశక్తి ప్యానెళ్లను ప్రతీ ఇంటిపైనా ఉచితంగా ఏర్పాటు చేశాయి. అన్ని ఇళ్లకూ సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుచేసి మొత్తం గ్రీన్ ఎనర్జీని వినియోగిస్తున్న తొలి గ్రామంగా ప్రతిష్టాత్మక సంస్థ స్కోచ్ గోల్డెన్ అవార్డును ప్రకటించింది. తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్రనాయుడు అవార్డును ఢిల్లీలో అందుకున్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా గ్రామానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవటంలో సహకరించిన ప్రజలు, అధికారులకు అభినందనలు ప్రకటించారు.

## జీఎస్టీ 2.0కి ప్రధాని మోదీకి సెల్యూట్

- ప్రజల కోసం సరళమైన పన్ను విధానం.. బచత్ ఉత్సవానికి నాంది
- 5% పన్నుతో నిత్యావసరాలపై ఊరట.. మధ్యతరగతికి లాభం
- స్వదేశీకి మద్దతు.. 'నాగరిక్ దేవో భవ'కు సీఎం సమర్థన
- జాతీయ అభివృద్ధికి రాష్ట్రాల భాగస్వామ్యం కీలకం
- ఆత్మనిర్భర్ భారత్‌కు స్వర్ణాంధ్ర మద్దతు!
- ప్రధాని నరేంద్ర మోదీకి ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు అభినందనలు

**అమరావతి, సెప్టెంబర్ 21(ఎల్లో సింగం):** నెక్స్ట్ జెన్ జీఎస్టీ సంస్కరణలు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని ఉత్తేజపూరిత ప్రసంగం చేశారంటూ చంద్రబాబు అన్నారు. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తెచ్చిన సంస్కరణలతో జీఎస్టీ బచత్ ఉత్సవ్ వేడుకలు ప్రారంభించడం సంతోషించదగిన పరిణామమని సీఎం అభిప్రాయపడ్డారు. జీఎస్టీ పన్ను శ్లాబులను 5, 18 శాతానికి మాత్రమే పరిమితం చేయడంతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని సీఎం ఎక్స్‌లో అభిప్రాయపడ్డారు. 99 శాతం నిత్యావసర వస్తువులు 5శాతం పరిధిలోకి వస్తాయని.. దీనివల్ల పేద, మధ్య తరగతి ప్రజలు, రైతులు, మహిళలు, యువతకు సంస్కరణలవల్ల లబ్ది చేకూరుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. పన్ను విధానాన్ని సరళతరం చేయడంతో ఖర్చులు తగ్గుతాయని... అలాగే వ్యాపారాలు పెరగడంతో పాటు.. పెట్టుబడులను ఆకర్షించేలా సంస్కరణలను రూపకల్పన చేశారన్నారు. ప్రధాన మంత్రి చెప్పిన 'నాగరిక్ దేవో భవ!' అనే మంత్రం దేశ ప్రజలకు అందించే ఓ బహుమతని సీఎం అభివర్ణించారు. గర్వ్ సే కహో, యే స్వదేశీ హై అంటూ ప్రధాని ఇచ్చిన నినాదం జాతీయ భావాలను అందరిలోనూ పెంపొందించేలా ఉందన్నారు. ఈ నినాదం జాతీయ ఉద్యమంగా మారాలని ఆకాంక్షించారు. వృద్ధిలో సమాన భాగస్వాములుగా ఉండాలని, స్థానిక ఉత్పత్తులను పెంచాలని ప్రధాని రాష్ట్రాలకు చేసిన పిలుపు సహకార సమాఖ్య వాదానికి ఒక బలమైన సందేశంగా ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ స్ఫూర్తితో పని చేయాలన్న ప్రధాని మోదీ సూచనలకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు చంద్రబాబు ప్రకటించారు. ప్రధాని మోదీ సూచనలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర సాధనకు అంకితమవుతానని సీఎం స్పష్టం చేశారు. సాహసోపేతమైన నిర్ణయంతో జీఎస్టీ సంస్కరణలు తెచ్చినందుకు రాష్ట్ర ప్రజల తరపున ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలతో దసరా పండుగను రెండింతలు ఉత్సాహంతో ప్రజలు జరుపుకుంటారన్నారు. తక్కువ ధరలు, సరళతరమైన పన్నులతో ప్రజలు నేరుగా లబ్దిపొందనున్నట్టు సీఎం వెల్లడించారు.

ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని చంద్రబాబు సూచించారు. ఆత్మ నిర్భరత, జాతీయతాభావం పెంచేలా ప్రతి ఒక్కరి అడుగులు వేయాలని ముఖ్యమంత్రి తన 'ఎక్స్' పోస్టులో కోరారు.

# జగన్ రెడ్డికి 11సీట్లు కూడా మిగలవు..ఎమ్మెల్యే దగ్గుపాటి

- 33మందికిరూ.41.50లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- ఎన్టీఆర్ వైద్య సేవలపై వైసీపీ దుష్ప్రచారమన్న ఎమ్మెల్యే
- విద్య, వైద్యం ఉచితంగా అందాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయం
- మాజీ ఎమ్మెల్యే అనంత 40ఏళ్లలో జిల్లాకు ఏం చేశారని నిలదీత

అనంతపురంఎల్లో సింగం

ఒక అబద్ధాన్ని పదే పదే చెబుతూ ప్రజల్ని భయాందోళనకు గురిచేస్తున్న జగన్ రెడ్డికి.. వచ్చే ఎన్నికల్లో ఆ 11 స్థానాలు కూడా ఉండవని.. అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 17వ విడత కింద మొత్తం 33 మంది లబ్ధిదారులకు 41లక్షల 50వేల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ...ఒక్క అనంతపురం నియోజకవర్గానికే ముఖ్యమంత్రి చంద్రబాబు గడిచిన 15 నెలల్లో మూడు కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం చేసినట్లు చెప్పారు. అదే గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా సాయం అందించలేదన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలు కూడా 3500 కోట్ల రూపాయలు పెట్టి పోయారని విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాకనే ఆ బకాయిలన్నీ చెల్లించి ఎన్టీఆర్ వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలను ఇన్సూరెన్స్ కింద తీసుకొచ్చి.. పేదలకు మెరుగైన వైద్యం అందించేలా కృషి చేస్తుంటే దీనిపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందన్నారు. అసలు ఆరోగ్యశ్రీని ప్రైవేటు పరం చేస్తున్నారన్న ప్రచారాన్ని కూడా మొదలుపెట్టారన్నారు. కేవలం ఒక కార్డు తీసుకెళ్తే కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలు కేవలం ఒక కార్డు తీసుకెళ్తే కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. జ్వరం దగ్గర నుంచి పెద్ద ఆపరేషన్ల వరకు అన్నీ ఉచితంగా అందించేలా ప్రభుత్వం చూస్తోందన్నారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో కీలకమైన మార్పులు తీసుకొస్తున్నారని తెలిపారు. పేదలందరికీ ఉచితంగా విద్య అందేలా కృషి చేస్తున్నారన్నారు. విద్య, వైద్యం రెండు పూర్తిగా ఉచితంగా అందించాలన్నదే తమ ప్రభుత్వం ఉద్దేశ్యం అన్నారు. జగన్ రెడ్డి గతంలో 17 మెడికల్ కళాశాలలు తీసుకొచ్చారని.. గొప్పలు చెప్పుకుంటున్నారు.. కానీ అందులో ఎన్ని నిర్మించారో సమాధానం చెప్పాలన్నారు. మెడికల్ కళాశాల సీట్లను 20 లక్షలకు అమ్ముకున్న చరిత్ర జగన్ రెడ్డిది అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొచ్చిన 400 కోట్లలో అవినీతికి పాల్పడ్డారన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి 40ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారని.. ఆయన జిల్లాకు ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే హంద్రీనీవా కాలువ వెడల్పు చేసినట్లు తెలిపారు. 1800 క్యూసెక్కుల నుంచి 3800 క్యూసెక్కుల వరకు కాలువ వెడల్పు చేసి



475 చెరువులకు నింపుతూ.. కుప్పం వరకు నీరు తీసుకెళ్లారన్నారు. ఓవైపు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ.. ఇంకోవైపు అనేక కంపెనీలను అనంతపురం జిల్లాకు తీసుకొస్తుంటే.. అది చూసి ఓర్వలేక.. వైసీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. వారి నాయకుడు తరహాలోనే ఒక అబద్ధాన్ని పదే పదే చెబుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందుకే వీరికి వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా ఉండవన్నారు. పులివెందుల జడ్పిటిసిని కూడా గెలవలేకపోయిన జగన్ కు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటు కూడా ఉండదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు లలిత్ కుమార్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సైఫుదిన్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి నాయకులు గోళ్ళ సుధాకర్ నాయుడు, రఘు, మున్వర్, సరిపూటి శ్రీకాంత్, రూపనగుడి రవి రాయల్, ఇమ్రాన్, బిల్లర్ రాము, %అఎన% నారాయణస్వామి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రికి సూపర్ స్పెషలిస్ట్ రాక

- వైద్యుల రాక ఆలస్యం. కార్మికుల పడి కాపులు
- స్పెషలిస్ట్ క్యాంపులో రోగులకు ఇబ్బందులు తప్పవా సమయపాలన పాటించని డాక్టర్లు.
- రోగుల నిరీక్షణ - రోగులకు అసౌకర్యం కలుగకుండా చూడాలనీ యాజమాన్యాన్ని కోరిన ఏఐటీయూసీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం లోని సింగరేణి ప్రధాన ఆసుపత్రికి కార్డియాలజి, న్యూరాలజీ, మెడికల్ గ్యాస్ట్రో మరియు యురాలజీ విభాగాలకు చెందిన డాక్టర్ లు ఉదయానికే రావాల్సి ఉండగా మ.12 గం.ల వరకు రాకపోవడంతో ఉదయాన్నే 6 గంటలకు పేర్లు ముందుగా నమోదు చెసుకొని వచ్చిన కొత్తగూడెం, ఎల్లందు, చెసుకొని వచ్చిన కొత్తగూడెం, ఎల్లందు, మణుగూరు ఇతర ప్రాంతాల రోగులు షుమారు 300 మంది తిండి తిప్పలు లేక వారు, వారి వెంట వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత నెల 10వ తేదీన కూడా స్పెషలిస్ట్ డాక్టర్లు ఇదే విదంగా 12 గం. లకు రావడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయాన్ని ఆనాడే ఆసుపత్రి వర్గాలు దృష్టికి తీసుకెళ్లగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయినాకాని నేడు అదే పరిస్థితి పునరావృత్తమైంది. సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న సింగరేణి యాజమాన్యం ఈ విదంగా నిర్లక్ష్యం చేయడం తగదని, రాబోయే ఈ క్యాంపుల్లో రోగులు ఎక్కువ సంఖ్యలో ఉంటారు మరియు పరీక్షలకు ఎక్కువ సమయం పడుతుంది కావున రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలి, వారికి సదుపాయాలు సమకూర్చాలి అదే విదంగా బయటినుండి వచ్చే డాక్టర్ లు ఉదయం 8 గంటలకే వచ్చే విదంగా చూడాలని గుర్తింపు కార్మిక సంఘం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్( ఏఐటీయూసీ) ఒక ప్రకటన ద్వారా యజమాన్యన్ని కోరింది.





# 2020 లో బి.జే.పి.పార్టీ జెడ్.పీ.టీ.సీ. ఎన్నికల్లో పోటీచేసిందన్న కోటప్రోలు కృష్ణ

ఏలూరు జిల్లా ముదినేపల్లి:ఎల్లో సింగం:::

కామినేని స్ఫూర్తి తోనే 2020 లో బి.జే.పి.పార్టీ జెడ్.పీ.టీ.సీ. ఎన్నికల్లో పోటీచేసిందన్న కోటప్రోలు కృష్ణ ముదినేపల్లి మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా గత ప్రభుత్వ పాలనలో కుట్ర,కుతంత్రాలుతొ రాజకీయ వ్యవస్థను కుల, రాజకీయాలతో ప్రజలను,భయభ్రాంతులకు గురి చేసిన వైనం లోకూడా ముదినేపల్లి మండలం లో బి.జే.పి.పార్టీ కి అప్పటి మాజీ ఏం.ఎల్.ఏ.,ప్రస్తుత ఏం.ఎల్.ఏ.డాక్టర్ కామినేని శ్రీనివాస్ కి నాతండ్రి పూర్ణచంద్రరావు మంచి మిత్రులగుటచేత ముదినేపల్లి లో నాతండ్రి కామినేని శ్రీనివాస్ తో కలసి కామినేని సూచనలతో ముదినేపల్లిలోనూ, మండలం లోనూ బి.జే.పి.పార్టీని బలమైన బి.జే.పీ.పార్టీ గా నిలబెట్టారని ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ మద్దతుతొనే నాతండ్రి మరణానంతరం నాకు అండగా ఉండడం చేత నిగర్వి,విద్యావంతుడు,ప్రజా పక్షపాతీ, పార్టీ రధసారది కామినేని సూచనలతో బి.జే.పీ. పార్టీ రాష్ట్ర యువమోర్చా కార్యదర్శి గా రాజకీయ ప్రస్థానము ప్రారంభించి,రెండు పర్యాయాలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.జే.పీ. పార్టీకి తన వంతు సేవ చెయ్యాలని,ఏం.ఎల్.ఏ. కామినేని అడుగు జాడలలో ముందుకు నడుస్తూ,ప్రజాప్రయోజనాల దృష్ట్యా రోడ్లు,త్రాగు మంచినీరు,పరిసరాల పారిశుధ్యం నిర్మూలన కోసం రాస్తా రోకోలు,ధర్నాలు ప్రజల మద్దత్తుతో కామినేని సూచనలతో నిర్వహించిన ఘనత ముదినేపల్లి మండల బి.జే.పి. పార్టీ కుటుంబానికే సాధ్యమైనదని, 2020 సంవత్సరంలో గత ప్రభుత్వం ఎలక్షన్లలో ఎవ్వరిని పోటీ చేయకుండా అడ్డు తగులుతూన్న విషయం పై కామినేని శ్రీనివాస్ కి



వివరించగా మాలో మనోధైర్యం నింపిన కామినేని సూచనలతో బి.జే.పి.పార్టీ తరపున జిల్లాపరిషత్ ఎన్నికలలో బి.జే.పీ. పార్టీ తరపున సత్యవోలు నాగలక్ష్మిని ముదినేపల్లి మండలం లో పోటీ చేయించామని, గత వై.ఎస్.అర్.పార్టీ కి గట్టి పోటీనిచ్చామని, ముదినేపల్లి మండలం లో బి.జే.పి.పార్టీ నాయకునిగా గుర్తింపును ఇప్పించారని, ముదినేపల్లి మండలంలో మాకు వెన్నంటి ఉంటూ తగు,సూచనలు,సలహాలు ఇస్తూ బి.జే.పి.పార్టీని బలమైన నాయకత్వంతొ ముందుకు నడిపిస్తున్నారని కోటప్రోలు కృష్ణ అన్నారు

## ఉద్యోగాలిప్పిస్తామని రూ.7.50 వేలు టోకరా

సీతంపేట సెప్టెంబర్ 21(ఎల్లో సింగం)

సీతంపేట మండలంలో కొండాడ పంచాయతీ బెనరాయికిచెందిన ముగ్గురు గిరిజనుల నుంచి రూ. 7లక్షలు, 50 వేలు తీసుకొనిఉద్యోగాలు ఇప్పిస్తామని, ఇదే మండలం కోదులు వీరఘట్టం చెందిన గంట కమలాకర్రావు, అతని భార్య రత్నమోసగించినట్టు బాధితులు కుడంగి రమేష్, ఆరికనాగేశ్వరరావు, బిడ్డిక కామేశ్వరరావు ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళ్తే కొదుల వీర ఘట్టంకు చెందిన గంటకమలాకర్రావు, అతని భార్య రత్న కలిసి కొండాడపంచాయతీ బెనరాయి చర్చి పాస్టర్గా వీరఘట్టం చెందిన గంట కమలాకర్రావు, అతని భార్య రత్నమోసగించినట్టు బాధితులు కుడంగి రమేష్, ఆరికనాగేశ్వరరావు, బిడ్డిక కామేశ్వరరావు ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళ్తే కొదుల వీర ఘట్టంకు చెందిన గంటకమలాకర్రావు, అతని భార్య రత్న కలిసి కొండాడపంచాయతీ బెనరాయి చర్చి పాస్టర్గా వెళ్లి కుడంకి రమేష్,ఆరిక నాగేశ్వరరావు, బిడ్డిక కామేశ్వరరావుతో పరిచయంచేసుకున్నారు. ఆ పరిచయం అదునుగాస్వచ్ఛభారత్లో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తానని, మరో ఇద్దరికిస్కూల్లో అటెండర్లు ఉద్యోగులు ఇప్పిస్తానని ఒక్కొక్కరికి వద్దరూ.2,50,000 చొప్పున వసూలు చేశారు. ముగ్గురు వద్ద ఏడులక్షల 50 వేలు వసూలు చేశారు ఉద్యోగాలు ఇప్పించకపోవడంసరికదా డబ్బులు ఇవ్వకపోవడంతోముగ్గురు వద్ద ఏడులక్షల 50 వేలు వసూలు చేశారు ఉద్యోగాలు ఇప్పించకపోవడంసరికదా డబ్బులు ఇవ్వకపోవడంతో సీతంపేట పోలీస్ స్టేషన్లోఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్సై వై. అమ్మనరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం కొత్తూరు మండలంమెట్టూరులో కమలాకరరావు, రత్న నివాసం ఉంటున్నారు.పాస్టర్ కమలాకరరావు పరారీలో ఉన్నారని, ఆయన భార్యరత్న అందుబాటులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# సమిష్టి సహకారంతోనే జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపాం

## ఆత్మీయ వీడ్కోలు' కార్యక్రమంలో విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్

- గుంటూరు జిల్లాకు బదిలీ అయిన ఎస్పీ వకుల్ జిందల్ ఐపిఎస్ కు ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది
- జిల్లాలో పని చేసిన కాలంలో ప్రజలు, అధికారులు, సిబ్బంది అందించిన సహకారాన్ని మరువలేమన్న ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్
- తన జీవితంలో జిల్లాలో పని చేసిన కాలం తమకు ఒక మధుర స్మృతిగా నిలుస్తుందన్న ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ దంపతులు







విజయనగరం ఎల్లో సింగం న్యూస్.

విజయనగరం జిల్లా ఎస్పీగా 14 నెలలు పని చేసి గుంటూరు జిల్లాకు బదిలీపై వెళ్ళిన వకుల్ జిందల్, ఐపిఎస్ గారికి మరియు కమాండెంట్ శ్రీమతి మాలిక గార్గ్, ఐపిఎస్ దంపతులకు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని మెట్రో ఫంక్షన్ హాలులో సెప్టెంబర్ 21న ఘనంగా 'ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ గారు మాట్లాడుతూ – తన సర్వీసులో జిల్లాలో పని చేయడం ఒక మధుర స్మృతిగా నిలుస్తుందన్నారు. జిల్లాలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది, ప్రజలు అందించిన సహకారంతో జిల్లాను రాష్ట్రంలోనే దాదాపు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపామన్నారు. జిల్లా ప్రజలు చాలా సౌమ్యులని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుశాఖ చేపట్టిన చర్యలకు ప్రజలు తమవంతు సహకారాన్ని అందించారన్నారు. గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు చేపట్టిన చర్యలు ఫలితంగా గంజాయి వ్యాపారులను కట్టడి చేసామన్నారు. గంజాయి వ్యాపారంలో క్రియాశీలల పాత్ర పోషించే ప్రధాన నిందితులను కూడా అరెస్టు చేసి, వారి ఆస్తులను అటాచ్ చేసామన్నారు. ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బంది సమిష్టిగా, సమన్వయంతో పని చేయడం వలనే జిల్లాలో నేర నియంత్రణలోను, చేధనలోను మంచి ఫలితాలు సాధించామన్నారు. జిల్లాలో ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు, సిబ్బంది చాలా సమర్ధవంతంగా, అంకిత భావంతో పని చేసారన్నారు. కారణాలు లేకుండా అర్ధ రాత్రి సమయాల్లో సంచరించే వారిని కంట్రోల్ చేయడం, మహిళలు, బాలల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో ప్రజల మన్ననలు పొందామన్నారు. బాలలపై అఘాయిత్యాలకు పాల్పడిన వారిపై నమోదైన కేసుల్లో నిందితులకు ఆరు మాసాల్లోనే శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టామన్నారు. సైబరు నేరాల్లో నిందితులను అరెస్టు చేసి, నగదు రికవరీ చేసి, బాధితులకు అందించామన్నారు. సిసి కెమెరాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయించి, నేరాలు జరగకుండా నియంత్రించడంతోపాటు, పలు కేసులను చేధించామన్నారు. కార్యదీక్ష కలిగిన పోలీసు అధికారులు జిల్లాలో పని చేస్తున్నారని, ఇటువంటి అధికారులు, సిబ్బంది ఇతర జిల్లాలో లభించడం కష్టమన్నారు. తాను జిల్లాలో మరో సంవత్సరం పని చేస్తానని భావించానని, ఆకస్మిక బదిలీ జరిగిందన్నారు. జిల్లా ప్రజలను, అధికారులను, సిబ్బందిని విడిచి వెళ్ళడం తనకు చాలా బాధగా ఉందన్నారు. పోలీసుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత కల్పించి సిబ్బందికి కంప్లీట్ హెల్త్ చెకప్లు చేపట్టామన్నారు. అదే విధంగా పోలీసు స్కూలులో మౌళిక సదుపాయాలను అభివృద్ధి చేసామని, తక్కువ ఫీజులతో పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ స్కూల్స్ పోటీపడే రీతిలో ఉన్నత విద్యను అందిస్తున్నామన్నారు. తాను జిల్లాలో పని చేసిన కాలంలో సహకరించిన అధికారులు, సిబ్బందికి ఎస్పీ వకుల్ జిందల్ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ మాలిక గార్గ్ మాట్లాడుతూ – మీ మాటలు, చేతలు ద్వారా మాపట్ల మీరు చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పని చేయడం తనకు, ఎస్పీ వకుల్ జిందల్ ఎంతో సంతృప్తినిచ్చిందని, మరికొంత కాలం పని చేస్తే బాగుంటుందని భావించామన్నారు. అందరూ సమిష్టిగా, సమన్వయంతో పని చేయడం వలనే జిల్లాకు తద్వారా తమకు మంచి పేరు వచ్చిందన్నారు. అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిఎస్పీలు ఆర్. గోవిందరావు, ఎం.శ్రీనివాసరావు, పలువురు సిఐలు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఎస్ఐలు ప్రసంగించి ఎస్పీ వకుల్ జిందల్, ఎస్పీ మాలిక గార్గ్ జిల్లాకు అందించిన సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. ఆత్మీయ వీడ్కోలు' కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన వకుల్ జిందల్ దంపతులను వేద ఆశీర్వచనంలతోను, మతాబులతో స్వాగతం పలికారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చేపట్టిన పలు కార్యక్రమాలు, చేపట్టిన చర్యలను వివరిస్తూ ప్రత్యేకంగా రూపొందించిన ఎ.వి. పలువురిని ఆకట్టుకొంది. అనంతరం, ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ని, ఎస్పీ మాలిక గార్గ్, ఐపిఎస్ దంపతులను సాలువలతో ఘనంగా సత్కరించి, పుష్ప గుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలిపి, జ్ఞాపికలను బహూకరించి, ఘనంగా 'ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పి.సౌమ్యలత, జి.నాగేశ్వరరావు, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, ఎన్.రామవులు, ఎం.వీర కుమార్, ఎం.శ్రీనివాసరావు, పలువురు సిఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# "స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" అవగాహన సదస్సు

- విజయవాడ ఉత్సవ్ లో భాగంగా అక్టోబర్ 2వ తేదీన స్వచ్ఛతాన్ అనే అద్భుతమైన మారథాన్ విజయవాడ నగరం యొక్క ప్రతిష్టను పెంపొందిస్తుంది జాతీయ స్థాయిలో ఒక ఆదర్శంగా నిలుస్తుంది - బొండా సిద్దార్థ
- ఈ చారిత్రాత్మక మారథాన్‌లో పాల్గొని, విజయవాడను స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేయాలి -బొండా సిద్దార్థ

విజయవాడ, ఎల్లో సింగం న్యూస్.

అమరావతి రన్నర్స్ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ బందర్ రోడ్డు %ూఔణ% గ్రౌండ్ 125 అడుగుల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వరకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛాంధ్ర%-%స్వర్ణాంధ్ర" కార్యక్రమాలు సెంట్రల్ నియోజకవర్గం లో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాలతో "స్వచ్ఛ్ ఆంధ్ర %-% స్వర్ణాంధ్ర" అవగాహన సదస్సు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది%ొ

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ %ఋూూ%, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్దార్థ మరియు గద్దె. క్రాంతి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విజయవాడ బందర్ రోడ్డు నందు "స్వచ్ఛత హీ సేవా హీ" కార్యక్రమాన్ని




సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తుంది అని, అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర%-%స్వర్ణాంధ్ర కార్యక్రమాలు సెంట్రల్ నియోజకవర్గం లో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాలతో 21 డివిజన్ లలో విస్తృతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా బొండా సిద్దార్థ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మాత్రమే కాకుండా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం లో స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయి, "మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ, దైనందిన పరిశుభ్రత మన అందరి భాగస్వామ్యంతోనే సాధ్యం అవుతుంది, అధికారుల నిబద్ధత, ప్రజల అవగాహన, కృషి కలిస్తేనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుంది. దీనికి కావలసిన నిధులు, సదుపాయాలు ప్రభుత్వం, %మీూూ% బొండా ఉమ సమకూరుస్తున్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడానికి, ప్రజల సహకారం కలిసివస్తే మాత్రమే శాశ్వత మార్పు సాధ్యమవుతుందన్నారు. విజయవాడ ఉత్సవ్ లో భాగంగా అక్టోబర్ 2వ తేదీన స్వచ్ఛతాన్ అనే అద్భుతమైన కార్యక్రమం నిర్వహించ బడుతుంది అని, అమరావతి రన్నర్స్ ఆర్గనైజర్స్ గా ఈ మారథాన్‌లో 5000 మందికి పైగా పాల్గొనే అవకాశం ఉంది అని, ఇది 21 కిలోమీటర్లు మరియు 10 కిలోమీటర్ల దూరాలను కవర్ చేస్తుంది, అన్ని వయస్సుల వారికి పాల్గొనే అవకాశం కల్పిస్తూ గెలిచిన విజేతలకు కేటగిరి వారీగా ?10 లక్షల రూపాయల నుండి ?15 లక్షల రూపాయల వరకు నగదు బహుమతులు అందించ బడతాయి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఈ కార్యక్రమానికి ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది, ఈ ఈవెంట్‌ను విజయవంతం చేయడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది అని, ఈ మారథాన్ కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు, స్వచ్ఛత మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల అవగాహనను పెంపొందించే ఒక గొప్ప వేదిక అని, ఈ కార్యక్రమం విజయవాడ నగరంలో క్రీడా స్ఫూర్తిని మరియు సామాజిక బాధ్యతను ప్రోత్సహిస్తుంది అని, ఆసక్తి గలవారు వెంటనే రిజిస్టర్ చేసుకొని ఈ మహత్తర మారథాన్‌లో పాల్గొనవలసినదిగా కోరుతున్నాను

# అత్యవసర పరిస్థితిలో రక్తదానం

విజయవాడ: ఎల్లో సింగం న్యూస్.



విజయవాడ రెయిన్‌బో పిల్లల ఆసుపత్రిలో ఒక చిన్నారి ప్రాణాలు కాపాడడానికి ముందుకు వచ్చిన వెంకటేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు. ఆపదలో ఉన్న 2 సంవత్సరాల బాబుకి అత్యవసరంగా రక్తం దానం తొమ్మిదవ సారి చేసి,మానవత్వాన్ని చాటారు. మీలాంటి గొప్ప మనసున్నవారు ఉన్నందుకు ఈ సమాజం గర్విస్తోంది. ఈ క్లిష్ట సమయంలో మీరు చూపించిన చొరవ, దాతృత్వం మరువలేనిది.

# పర్యాటక పోటీలకు ఆహ్వానం

సీతంపేట (ఎల్లో సింగం)



పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యాటక హృదయాన్ని దోచే విధముగా అందమైన దృశ్యాలని బంధించి రీల్స్ రూపంలో వీడియోలు చేసి బహుమతులు గెలుచుకోవాలని సీతంపేట, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరు ప్రభాకర్ రెడ్డి వారి పిలుపు మేరకు సీతంపేట ఐటిడిఎ పరిధిలోని పర్యాటక ప్రాంతాలు, ఏజెన్సీ ప్రకృతి అందాలతో పాటు జిల్లాలోని పర్యాటక అందాలను, చారిత్రాత్మక ప్రదేశాలన 60 సెకన్లు లోపు రీల్స్ చిత్రీకరించి ఈ నెల 30వ తేదీలోగా manyampublicity@gmail.com నకు పంపించిన వారిలో ఉత్తమ రీల్స్ కి బహుమతులను జిల్లాకలెక్టరు వారుఅందజేయునున్నట్లు పీవో తెలిపారు. ఈ జిల్లా స్థాయి పర్యాటక పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ. 5000/-, రెండవ బహుమతి రూ. 3000/-, మూడవ బహుమతి రూ. 2000/- లను జిల్లా కలక్టర్ చేతులమీదుగా ఇవ్వనున్నట్లు పీవో తెలిపారు. కావున ఆసక్తి కలిగిన వారు ఈ పోటీల్లో పాల్గొనాలని పీవో తెలిపారు.

# ఐదేళ్లలో చేయని అభివృద్ధిని..ఏడాది లోపే చేసి చూపించాం

- నగరాభివృద్ధిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- హౌసింగ్ బోర్డ్ లో 2కోట్లతో బీటీ రోడ్డు, డివైడర్లకు భూమి పూజ
- నగరంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నామన్న ఎమ్మెల్యే





అనంతపురంఎల్లో సింగం)
గత ఐదేళ్లలో వైసీపీ చేయని అభివృద్ధిని ఏడాదిలోపే చేసి చూపిస్తున్నామని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని హౌసింగ్ బోర్డ్ లో ఉన్న రామ్ నరేష్ ఫంక్షన్ హాల్ వద్ద నూతన బీటీ రోడ్డు, డివైడర్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలాస్వామితో పాటు ఇతర అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మొత్తం 2కోట్ల రూపాయలతో ఈ పనులు చేపట్టారు. పనులు నాణ్యతగా ఉండాలని గడవులోకి పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో నగరంలో అధ్వాన్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కేవలం జాతీయ రహదారి విస్తరణ పనులు చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమి లేదన్నారు. కనీసం డ్రైనేజీ వ్యవస్థ గురించి పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకనే నగరంలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరుగుతోందన్నారు. నగరంలో ఎక్కడా రోడ్లు, డ్రైనేజీల సమస్య లేకుండా చేస్తున్నామని చెప్పారు.నగరంలో ఎక్కడా రోడ్లు, డ్రైనేజీల సమస్య లేకుండా చేస్తున్నామని చెప్పారు. 30ఏళ్లుగా ప్రజలకు ఇబ్బందిగా మారిన డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. తొందరలోనే అక్కడ చెత్త లేకుండా చేస్తామన్నారు. ఆ స్థానంలో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే పార్కును తీసుకొస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు తమ్మినేని వేణు, మున్వర్, మున్సిపల్ అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిషికేష్ లో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి మహాలయ అమావాస్య ప్రత్యేక పూజలు



ఉత్తరాఖండ్ రాష్ట్రం, ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతం, భారత దేశంలోనే అత్యంత ప్రసిద్ధ నగరం రిషికేష్, ఎంతో విశిష్టతగల రిషికేష్ నగరం లోని త్రివేణి ఘాట్ లో టీడీపీ సీనియర్ నాయకులు, రాయలసీమ ఉద్యమనేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా పితృ (పెద్దల) దేవతల దోష నివారణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అమావాస్య పితృ దేవతల ఋణం తీర్చుకోవడానికి చాలా విశిష్టమైనదనీ, పితృ దేవతలకు సద్గతులు కలిగి, కుటుంబంలో సుఖశాంతులు కలగాలంటే ఈ మహాలయ అమావాస్య రోజు దానధర్మాలు చేయడం ఎంతో పుణ్యం అని భావించి, ఆదివారం అందులో అమావాస్య కావడం ఎంతో విశిష్ట రోజున ఈ మహాలయ అమావాస్య రావడం, ఈ మంచి రోజు పితృ తర్పణం వదిలితే ఏడాది మొత్తం ఫలితం ఉంటుందని నమ్మకంతో రిషికేష్ లోని త్రివేణి ఘాట్ లో అర్చకులచే విశేష పూజల అనంతరం బైరెడ్డి రాజశేఖరరెడ్డి పింద తర్పణం వదిలి అక్కడే ఉన్న సాధువులకు, నిరుపేదలకు వస్త్ర దానం చేశారు.

## మన్యం జిల్లాలో దాగి ఉన్న పర్యాటక ప్రదేశాలపై రీల్స్ తయారీ పోటీ


### పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
ప్రకృతి సోయగాలకు, సుందరమైన ప్రాంతాలకు, జలపాతాలకు మన్యం జిల్లా నెలవని పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ పేర్కొన్నారు. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న ప్రాంతంలో పర్యాటకంగా అభివృద్ధి చెందటానికి అవకాశాలు ఉన్న జలపాతాలు, వ్యూ పాయింట్స్ ఇతర సుందర చారిత్రాత్మక ఆసక్తికర ప్రదేశాల పై 60 సెకండ్స్ నిడివి గల ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, కట్టడాలతో పాటు సుందరమైన ప్రాంతాలను వీడియోలను తీసి ఈ నెల 30వ తేదీలోగా manyampublicity@gmail.com వెబ్ సైట్ కి పంపాలని సబ్ కలెక్టర్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పర్యాటక ప్రదేశాలను అద్భుతంగా, ప్రతీ ఫ్రేమ్ లోనూ పర్యాటక రంగం అభివృద్ధి చెందేలా, గిరిజన ప్రాంత ప్రగతి ప్రస్ఫూటించేలా ఉండాలని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో గల పర్యాటక రంగ ప్రాంతాలు, ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, దేవాలయాలతో పాటు జిల్లా చరిత్రపై చిత్రీకరించిన వీడియోలలో ఉత్తమ వీడియోలకు దసరా ఉత్సవాల సందర్భంగా బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రథమ బహుమతిగా రూ. 5వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 3వేలు, తృతీయ బహుమతికి రూ. 2వేలు చొప్పున నగదును అందజేస్తామని సబ్ కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.


## బిజెపి రాష్ట్ర సారథి మాధవ్‌కు శాలువా కప్పి సత్కరిస్తున్న నిమ్మరాజు

- పాత్రికేయులకు రైల్వే పాసులు పునరుద్ధరించాలి
- బిజెపి రాష్ట్ర సారథి మాధవ్ కు నిమ్మరాజు వినతి



విశాఖపట్టణం, ఎల్లో సింగం)
కరోనా కాలంలో కేంద్రం రద్దు చేసిన పాత్రికేయుల రైల్వే పాస్ లను పునరుద్ధరించాలని, ఇందుకోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ కు విజ్ఞప్తి చేశారు. విశాఖపట్టణంలో ఆదివారం మాధవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నిమ్మరాజు మాట్లాడుతూ.. 60 ఏళ్లు నిండిన పాత్రికేయులకు రెండు తెలుగు రాష్ట్రాలు పింఛను సదుపాయం కల్పించేలా కృషి చేయాలని మాధవ్ ను కోరారు. దేశంలో ఇప్పటికే 11 రాష్ట్రాల ప్రభుత్వాలు జర్నలిస్టులకు కనీసం 10వేల రూపాయలకు తగ్గకుండా పింఛను అందిస్తున్నాయని ఆయన దృష్టికి తెచ్చారు. కాగా, ఈ రెండు అంశాల సాధనకు తాను ప్రత్యేక శ్రద్ధ చూపుతానని బిజెపి నేత మాధవ్ హామీ ఇచ్చారు.మాధవ్ తండ్రి పి.వి.చలపతిరావు (దివంగతులు) శాసనమండలి సభ్యునిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి సారథిగా కొనసాగిన కాలంలో 1980 నుంచి తనకెంతో సాన్నిహిత్యం వుందేదని నిమ్మరాజు ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## పార్కులో పర్యాటకుల సందడి



సీతంపేట సెప్టెంబర్ 32(ఎల్లో సింగం)
స్థానిక ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో పర్యాటకులు సందడి చేశారు.ఆదివారం సెలవు కావడంతో సీతంపేట మండలం నుంచే కాకుండా ఇతరజిల్లాల నుంచి కూడా పర్యాటకులు తరలివచ్చారు. పార్క్ లోని అందాలనుఆశ్వాదించారు. జల విహార్ వద్ద బోట్ షికారు చేశారు. హ్యాంగింగ్ బ్రిడ్జిపై నడిచివెళ్లారు. ఆనంద విహార వద్ద డాన్సర్ వేశారు. సాహసేపితమైన క్రీడ ఎక్కారు.అనంతరం మెట్టుగూడ జలపాతం వద్ద జలకాలాడారు

## యోగాతో ఆరోగ్యం, ఆనందకరమైన జీవనం పొందవచ్చు



మచిలీపట్నం, ఎల్లో సింగం
యోగాతో ఆరోగ్యం, ఆనందకరమైన జీవనం పొందవచ్చని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నగరంలోని గొడుగుపేట శ్రీ కన్యకా పరమేశ్వరి సత్రంలో సత్య సేవ యోగ మండలి ఆధ్వర్యంలో నిర్వహించనున్న యోగామృత ప్రాసన క్రియ 5 వ బ్యాచ్ పరిచయ వేదికను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.అనంతరం సత్యసాయి సేవకులు యోగ శ్రీనివాస్ గురూజీ మాట్లాడుతూ యోగ వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. యోగ అనేది ఒక శాస్త్రము, కళాత్మక జీవనము, తత్వంతో కూడిన సాంకేతిక సమ్మేళనం అని అంటూ శారీరకంగా మానసికంగా ఆధ్యాత్మికంగా వ్యక్తిత్వ వికాసాన్ని ఏవిధంగా చక్కదిద్దుకోవాలో విశదీకరించారు.

# వేణుగోపాలస్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే బేబినాయన

## బొబ్బిలి యుద్ధం సమయంలో సైనికుల ద్వారా తరలింపబడ్డ విగ్రహాన్ని, ప్రతిష్టించిన బొబ్బిలి రాజకుటుంబం

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- మచిలీపట్నం లో ఉన్న బొబ్బిలి రాజ కుటుంబంచే ప్రతిష్ఠింపబడ్డ శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయాన్ని ఆదివా రం ఎమ్మెల్యే బేబినాయన దర్శించుకు న్నారు. ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే బేబి నాయన కు ఘనస్వాగతం పలికి ప్రత్యే క పూజలు చేశారు. ఆలయ అర్చకులు సిబ్బంది ప్రత్యేక పూజలు చేసి శ్రీ వేణు గోపాలస్వామి చిత్రపటాన్ని అందజేశా రు. ఎమ్మెల్యే బేబినాయన ఆలయాన్ని సందర్శించి ఆలయం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆలయ కమిటీ ప్రతినిధులకు తెలిపారు. ఈ ఆలయ చరిత్ర: 1756వ సంవత్సరంలో ఆంగ్లేయ ప్రభు త్వ కాలంలో జరిగిన దండయాత్రలలో స్వామివారి విగ్రహానికి భంగపాటు కలు గుతుందని బొబ్బిలి కోటలో పనిచేస్తు న్న మచిలీపట్టణానికి చెందిన కొందరు సైనికులు విగ్రహాన్ని పెళ్లగించారు. రుస్తుంబాద వాస్తవ్యుడైన దుబాసి లక్ష్మ య్య మచిలీపట్నంలో స్వామివారిని ప్రతిష్టించాలనే సంకల్పంతో రాజు గారి అనుమతి లేకుండానే పట్టణానికి తీసు కురావడం జరిగింది. నులకమంచాన్ని త్రిప్పి, స్వామి వారిని పరుండబెట్టి, తీసు కువస్తుండగా అడ్డగించిన ఆంగ్లేయ సైని కులకు జబ్బు పడిన వ్యక్తిని తీసుకువె ళ్తున్నామని తెలుపగా, సైనికులు అను మానం వచ్చినట్లు భావించగా. పలుక వేమి వేణుగోపాలా అనగానే మూలుగు వినిపించిందట. ఈ విధంగా పిలిస్తే పలి కిన దైవాన్ని మచిలీపట్నం తీసుకువ చ్చుటకు 21 రోజులు పట్టిందని చెపుతా రు.. అందుచే నేటికీ శ్రీ కృష్ణాష్టమి వేడుక లను 21 రోజులు సాంప్రదాయంగా జరి పిస్తున్నారు. ఈ సంగతి తెలిసిన బొబ్బి లి రాజా వారు సంతోషించి, సతీ సమే తంగా



ఇచ్చటికి విచ్చేసి శ్రీ స్వామివారిని ప్రతిష్టింపచేశారు. నాటి నుండి ఈ స్వామి వారు పిలిస్తే పలికే దైవంగా



సంతానప్రదులుగా ప్రసిద్ధిగావించారు. ఆనాటి నుండి, మోటమర్రి వంశస్తులు ఫౌండరు, ఫ్యామిలి మెంబర్లుగా ఉండి భక్తబృందంతో కలిసి ఆలయ నిర్వహణ కార్యక్రమము నిర్వహించుచున్నారు.

# గురజాడ తెలుగు భాషకు వెలుగు జాడ....

## కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
గురజాడ తెలుగు భాషకు వెలుగు జాడ ని విద్యల నగరానికి విజ్ఞుడని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. ఆదివారం కారుణ్య కార్యాలయంలో మహాకవి గురజాడ వెంకట అప్పారావు 157 వ జయంతిని కారుణ్య సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంత రం జె సి రాజు మాట్లాడుతూ తన రచ నల ద్వారా సామాజిక దూరాచారాలను ఎండగట్టినవాడు గురజాడ ఆయన వ్రా సిన కన్యాశుల్కం నాటికి నేటికి ప్రదర్శిం చబటం, ప్రజలు దాన్ని తిలకించటం ఆ యన గొప్పతనాన్ని తెలియజేస్తుంద న్నారు. ఆయన చేసిన రచనలు నేటికి సజీవమై వెలుగొందుతున్నాయన్నారు. ఆయన వ్రాసిన ప్రసిద్ధిగేయం దేశము ను ప్రేమించుమన్న ...మంచిఅన్నది పెం చు మన్న ప్రతివానీలో దేశభక్తిని పెం పొందిస్తున్నదని అన్నారు. ఆ గీతాన్ని మన




రాష్ట్ర అధికారిక గేయంగా చేయా లని ప్రభుత్వాన్ని కోరారు. తెలుగు వ్యావహారిక భాషకు ఆయన కృషి వెలకట్ట లేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కారుణ్య రోటరీ సభ్యులు అర్ ఎన్ రాజు, చిన్నారావు, రామకృష్ణ, రామ్ బాబు, చందు, కృష్ణమోహన్, శివకాంత్, జయప్రకాష్ చంద్ర కిషోర్ తదితరులు పాల్గొన్నారు..

# కరిసే గ్రేసీకి మెడికల్ విద్యలో ప్రోత్సాహం

## ఆదర్శంగా తంగిరాల సౌమ్య వారి సహాయం..



చందర్లపాడు ఎల్లో సింగం
మండలలో ఉస్తేపల్లి గ్రామం నిరుపేద దళిత కుటుంబానికి చెందిన కరిసే మార్కురావు, రత్నకుమారి దంపతుల కుమార్తె కరిసే గ్రేసీ చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభను కనబరిచింది. 2025 సంవత్సరానికి గాను నిర్వహించిన నీట్ నేషనల్ మెడికల్ ఎగ్జామినేషన్‌లో మెడికల్ సీటు సాధించి, గుంటూరు మెడికల్ కాలేజీలో వైద్య విద్యను అభ్యసించేందుకు అర్హత పొందింది. గ్రేసీ కుటుంబం ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యంలో, ఆమె విద్యార్థి జీవితానికి ప్రోత్సాహంగా ప్రభుత్వ విప్, నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముందుకు వచ్చారు. ఎన్నారైల సహకారంతో రూ. 50,000 ఆర్థిక సహాయం మరియు ఒక లాప్‌టాప్‌ను ఆదివారం నాడు గ్రేసీకి ఆమె కుటుంబ సభ్యుల సమక్షంలో స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రేసీ మరియు ఆమె కుటుంబ సభ్యులు తంగిరాల సౌమ్య వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విదేశాలలో ఉన్న ఎన్నారైలు స్వదేశానికి తోడ్పాటు అందించేందుకు ముందుకు వస్తున్న తీరును అభినందిస్తూ, వారికి తంగిరాల సౌమ్య ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రిజర్వేషన్ లంబాడీలకు రాజ్యాంగం కల్పించిన హక్కు

- ఘనంగా గిరిజన లంబాడిల రిజర్వేషన్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలు
- లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎల్లో సింగం
కొత్తగూడెం టౌన్. లంబాడి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద జరిగిన జరిగిన గిరిజన లంబాడీల రిజర్వేషన్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలను అనంగా నిర్వహించే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం భారత రాజ్యాంగానికి పుష్పాభిషేకం చేసి నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబధంగా ఆర్టికల్ 342 క్లాజ్ 1 ప్రకారం లంబాడీలు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ రిజిస్టార్ జనరల్ ఆఫ్ ఇండియా, కేంద్ర ఎస్టీ కమిషన్, పార్లమెంటు ఉభయ సభలలో ఆమోదం పొంది భారత రాష్ట్రపతిచే సెప్టెంబర్ 18, 1976లో ర



నోటిఫికేషన్ గెజిట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర లంబాడీలు రాజ మార్గంలో ఎస్టీలుగా తేల్చబడ్డారని స్వతంత్ర భారతదేశంలో 20 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర లంబాడీలు ఎస్టీ రిజర్వేషన్ ఫలాలు అందక తీవ్రంగా నష్టపోయారని నేటికి విద్య, ఉద్యోగ, రాజకీయ వాటాల్లో గిరిజన జనాభాలో 70% ఉన్న లంబాడి తీవ్ర అన్యానికి గురవుతున్నారని కానీ కొంతమంది లంబాడీలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెర వెనుక ఫోటోలు చేస్తున్న వారికి త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు గిరిజన చట్టాలైన 1/70, పెస, 5%ష్ట్ర% షెడ్యూల్ ను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, న్యాయవాది - లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్, చుంచుపల్లి మాజీ ఎంపీపీ శాంతి బాయి, జుంకిలాల్, గోబ్రియా నాయక్, లాలు నాయక్, టి. టి. ఎస్.ఎఫ్ .రాష్ట్ర అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, లావూరి శ్రీనివాస్ నాయక్, గూగులోతు, శ్రీను నాయక్ , హరియ నాయక్, దేవిలాల్ నాయక్ గిరజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షు హథీరాం నాయక్, బాబూలాల్ నాయక్, గాంధీ నాయక్ బోడ కృష్ణ నాయక్, బాలు నాయక్ , పంతుల నాయక్, బాబు నాయక్,

# విజయవాడ ఉత్సవ్ ను విజయవంతం చేద్దాం

## విజయవాడ ఉత్సవ్'' ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సుంకర అనిల్



విజయవాడ, ఎల్లో సింగం
విజయవాడ ఉత్సవ్ ను అందరి సహకారంతో విజయవంతం చేద్దామని విజయవాడ ఉత్సవ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ , ప్రముఖ నిర్మాత సుంకర అనిల్ అన్నారు. విజయవాడలో దసరా ఉత్సవాల సందర్భంగా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ ఉత్సవ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ సుంకర అనిల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

# బతుకమ్మ చీరలు మహిళలందరికీ అందించాలి

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మునిగడప పద్మ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లోర్ సింగం
కొత్తగూడెంటౌన్. బతుకమ్మచీరలు మహిళలందరికీఅందించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యురాలు, మహిళా సంగం నాయకురాలుమునిగడపపద్మప్రజా ప్రభుత్వానికి నేడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఒక్క డ్వాక్రా గ్రూపు మహిళలకు మాత్రమే చీరలు ఇస్తామంటే మిగతా మహిళల ల సంగతి ఏమిటనిఆవేదనవ్యక్తంచేశారు. 60 సంవత్సరాలు దాటిన మహిళలు డ్వాక్రా గ్రూపు నుండి తప్పించడం జరిగిందని అలాగే గ్రూపులోసభ్యులుగాలేనిమహిళలు చాలామంది ఉన్నారని అన్నారు. పండుగ పూట మిగతా మహిళలు బాధపడే అవకాశం ఉందని తక్షణమే ప్రభుత్వం పునరా ఆలోచన చేసి గతంలో మాదిరిగానే మహిళలందరికీ



నాణ్యమైన బతుకమ్మ చీరలు పంపిణీ చేసి ప్రజా ప్రభుత్వం మహిళలపై ఉన్న గౌరవాన్ని చాటుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

# ఘనంగా మహాకవి గురజాడ 163వ జయంతి

## గురజాడ భావాలు నిత్యనూతనం - మంత్రి కొండపల్లి శ్రీనివాస్





విజయనగరం, ఎల్లో సింగం

మహాకవి గురజాడ అప్పారావు భావాలు, రచనలు నిత్య నూతనమని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు. నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు 163వ జయంతి ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని గురజాడ స్వగృహంలోని చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సత్య జంక్షన్ సమీపంలోని గురజాడ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గురజాడ దేశభక్తి గేయాలను ఆలపించారు. జంక్షన్లోని గురజాడ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జయంతి సభలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, గురజాడ నిత్య స్మరణీయులని పేర్కొన్నారు. అందరికీ అర్థం అయ్యే వాడుక భాషలో చేసిన ఆయన రచనలు కలకాలం నిలిచిఉంటాయని అన్నారు. వందేళ్ల క్రితమే గొప్ప ముందుచూపుతో మహాకవి రచనలు చేశారని, ఆయన ఆశయాలు నేటికీ స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. దేశ ప్రధాని మోది సైతం గురజాడ రచనలనుంచి స్ఫూర్తి పొందారని, ఆయన రాసిన దేశభక్తి గేయాన్ని ప్రస్తావించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. గురజాడ జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఆయన జీవిత చరిత్ర, దేశభక్తి గేయాలను పాఠ్యాంశాలుగా చేర్చాలని సూచించారు. గురజాడ గొప్పదనాన్ని నేటి తరానికి తెలియజేసేందుకు ప్రతీ పాఠశాలలో ఆయన చిత్రపటాన్ని ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గురజాడ స్వగృహం ప్రక్కనున్న స్థలాన్నిఅభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ, గురజాడ గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. తెలుగు భాష నిలిచి ఉన్నంతవరకు గురజాడ రచనలు నిలిచి ఉంటాయని అన్నారు. ఆయన కన్యాశుల్కంలో సృష్టించిన గిరీశం, మధురవాణి, రామప్పపంతులు లాంటి పాత్రలు ఇప్పుడు కూడా మన కళ్లముందే కదలాడుతున్నాయని చెప్పారు. గురజాడ రాసిన దేశమును ప్రేమించుమన్నా... దేశభక్తి గేయం మనందరికీ ఆదర్శమని, దేశం పట్ల పౌరుల బాధ్యతను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. ప్రపంచంలోని విభిన్న సాహిత్యాలను అధ్యయనం చేసిన గురజాడ, తెలుగు జాతికి అపూర్వ రచనలను అందించారని కలెక్టర్ కొనియాడారు. ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, ఎన్ని తరాలు మారినా గురజాడ రచనలు సజీవంగా నిలిచే ఉంటాయని అన్నారు. ఆయన దేశభక్తి గేయం భావితరాలకు స్ఫూర్తి దాయకమన్నారు. గురజాడ భావాలు, ఆలోచనలు, ఆశయాలు భావితరాలకు అందించడానికి కృషి చేయాలని కోరారు. గురజాడ స్వగృహం అభివృద్ధికి ఎంపి ల్యాడ్స్ నుంచి రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు కలిశెట్టి ప్రకటించారు. తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి, లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, గురజాడ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ గురజాడ గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధుమాధవన్, డిఆర్ఓ శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఓ డి.కీర్తి, డిఈఓ మాణిక్యం నాయుడు, మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, డిఐపిఆర్ఓ గోవిందరాజులు, జిల్లా పర్యాటక అధికారి కుమారస్వామి, మహారాజా సంగీత కళాశాల ప్రిన్సిపాల్ మండపాక నాగలక్ష్మి, గురజాడ కుటుంబ సభ్యులు వెంకటేశ్వరప్రసాద్, ఇందిర, లలిత, పలువురు సాహితీ సంఘాల ప్రతినిధులు, నాయకులు, అధికారులు సాహితీ ప్రియులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపతిలో రాష్ట ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్‌కు ఎఫ్ఆర్ టీ ఐ అవగాహన సదస్సు

### విద్యుత్ ఉద్యోగుల పర్మినెంట్ కు నాయకుల భరోసా





తిరుపతిఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

తిరుపతి లోని యూత్ హాస్టల్ లో నిర్వహించిన,రాష్ట్రంలోని వివిధ జిల్లాల కాంట్రాక్ట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ సదస్సులో ఎఫ్ ఆర్ టి ఐ సంస్థ నేషనల్ ప్రెసిడెంట్ ప్రత్తిపాటి.చంద్ర మోహన్  సూచనల మేరకు,ఫోరం ఫర్ ఆర్టీఐ సంస్థ నేషనల్ జాయింట్ సెక్రటరీ కుప్పాల.అజయ్ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఫోరం ఫర్ ఆర్టీఐ ఆంధ్రా స్టేట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ గా మంద్య%శ్రీ%.సుధాకర్ యాదవ్ నియామకాన్ని సభికుల అందరి మధ్య ప్రకటించటం జరిగింది. ఈ సమావేశంలో వివిధ జిల్లాల కాంట్రాక్ట్ బేస్డ్ ఎంప్లాయిస్ ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయకులు మరియు నూతన ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ ఎన్ని గవర్నమెంట్ లు మారుతున్న గత మూడు దశాబ్దాలుగా,రెగ్యులర్ ఎంప్లాయిస్ మాదిరిగా సమాన పనికి సమాన వేతనాలు వారికి ఇవ్వటం లేదని,  కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కు కూడా తగు రీతిన జీత బత్యాలలో న్యాయం జరిపించుకోటం కోసం ఆ కన్సర్న్ డిపార్ట్మెంట్ పలు అధికారులు, వారి కార్యాలయాల చుట్టూ తిరిగి , తిరిగి వందల సంఖ్యలో అర్జీలు, వివిధ ప్రాంతాలలో సమ్మె లు , నిరాహార దీక్షలు చేసినా కూడా, తగిన జీతా భత్యాలు పొందలేక అలసిపోయామని, ఆవేదన వెలిబుచ్చారు.ప్రజల అందరి ఇళ్లలో,కరెంట్తో మేము వెలుగులు నింపుతూ ఉంటే, విద్యుత్ కాంట్రాక్ట్ జాబ్ లు చేస్తున్న ఉద్యోగాలుకు మాత్రం  జీత భత్యాలు సరిగా ఇవ్వక,ప్రతి నిత్యం వారి బిడ్డలకు,కుటుంబ సభ్యులకు ప్రాణ భయం,ఆదమరిస్తే కరెంట్ షాక్ ల వల్ల వారి ప్రాణాలకు సంకటంగా మారుతూఉంటే, ఇకనైనా కాంట్రాక్ట్ విద్యుత్ ఎంప్లాయిస్ ను గుర్తిస్తారనే ఆశతో,చాలీ చాలని జీతాలతో ఈ విద్యుత్ శాఖలో ఉద్యోగాలు చేస్తున్నామని,వారి బాధను, ఫోరం ఫర్ ఆర్టీఐ సంస్థ గవర్నమెంట్ దృష్టికి తీసుకెళ్లాలని కోరుకున్నారు. ఈ గవర్నమెంట్ ఐనా వారి హక్కులను పరిరక్షించాలని కోరారు. ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ సదస్సులో కేంద్ర కమిటీ అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో,ఎఫ్ ఆర్ టి ఐ ,రాష్ట్ర, జిల్లా నేతలు,వక్తలు ఆర్ టి ఐ యాక్ట్, లోకాయుక్త ,హ్యూమన్ రైట్స్ మీద ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ సదస్సులో కేంద్ర కమిటీ అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో,ఎఫ్ ఆర్ టి ఐ ,రాష్ట్ర, జిల్లా నేతలు,వక్తలు ఆర్ టి ఐ యాక్ట్, లోకాయుక్త ,హ్యూమన్ రైట్స్ మీద అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించి, అందరికీ విశదం గా తెలియ చేశారు ప్రజల అందరి ఇళ్లలో,కరెంట్తో మేము వెలుగులు నింపుతూ ఉంటే, విద్యుత్ కాంట్రాక్ట్ జాబ్ లు చేస్తున్న ఉద్యోగాలుకు మాత్రం  జీత భత్యాలు సరిగా ఇవ్వక,ప్రతి నిత్యం వారి బిడ్డలకు,కుటుంబ సభ్యులకు ప్రాణ భయం,ఆదమరిస్తే కరెంట్ షాక్ ల వల్ల వారి ప్రాణాలకు సంకటంగా మారుతూఉంటే, ఇకనైనా కాంట్రాక్ట్ విద్యుత్ ఎంప్లాయిస్ ను గుర్తిస్తారనే ఆశతో,చాలీ చాలని జీతాలతో ఈ విద్యుత్ శాఖలో ఉద్యోగాలు చేస్తున్నామని,వారి బాధను, ఫోరం ఫర్ ఆర్టీఐ సంస్థ గవర్నమెంట్ దృష్టికి తీసుకెళ్లాలని కోరుకున్నారు. ఈ గవర్నమెంట్ ఐనా వారి హక్కులను పరిరక్షించాలని కోరారు. ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ సదస్సులో కేంద్ర కమిటీ అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో,ఎఫ్ ఆర్ టి ఐ ,రాష్ట్ర, జిల్లా నేతలు,వక్తలు ఆర్ టి ఐ యాక్ట్, లోకాయుక్త ,హ్యూమన్ రైట్స్ మీద అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించి, అందరికీ విశదం గా తెలియ చేశారు అలాగే వారి వారి జిల్లా,మండల కేంద్రాల్లోని ఎంప్లాయిస్ కు,సామాన్య ప్రజలకు కూడా ఈ చట్టాల మీద అవగాహన కల్పించమని, ఎడ్యుకేట్ చేయమని అన్ని జిల్లాలో కూడా ఆక్టివ్ ఎంప్లాయిస్ ,ఎఫ్ ఆర్ టి ఐ మెంబర్షిప్ లు చేయాలని తెలిపారు. అలాగే ఎఫ్ ఆర్ టీ ఐ సంస్థ నాయకత్వాలు ఆంధ్రా రాష్ట్ర పెద్దల ల దృష్టికి మీ సమస్యలను డైరెక్ట్ గా, మరియు రాత పూర్వకం గా కూడా తీసుకెళ్లి,ఈ గవర్నమెంట్లో,ఐనా  ఎంప్లాయిస్ అందరికీ తగు న్యాయం జరిగేలా అందరూ  ప్రయత్నిస్తాము అన్నారు. ఈ సదస్సులో ఎఫ్ ఆర్ టి ఐ నూతన ఎంప్లాయిస్ అధ్యక్షులు సుధాకర్ ను, ఫోరం ఫర్ ఆర్ టి ఐ నాయకత్వాలు,అన్ని జిల్లాల విద్యుత్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియ చేశారు. ఈ సదస్సులో ఎఫ్ ఆర్ టి ఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.రేవతి, జిల్లా అధికార ప్రతినిధి కరాటే చంద్ర శేఖర్ రాయల్, తిరుపతి జిల్లా ఎంప్లాయ్ అధ్యక్షులు గుణ శేఖర్, చంద్రగిరి నియోజక వర్గ ఎంప్లాయిస్ సెక్రటరీ వెంకట రత్నం,జిల్లా ప్రెసిడెంట్ ప్రశాంత్, జిల్లా మహిళా ప్రెసిడెంట్ సూర్య కుమారి,ఎంప్లాయ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్, ఎంప్లాయిస్ సెక్రెటరీలు రాజు, లోక నాదం, టౌన్ లీగల్ వింగ్ కన్వీనర్ మహా లక్ష్మీ,టౌన్ మహిళా ప్రెసిడెంట్ సుజాత, టౌన్ సెక్రటరీ రాణి, వివిధ జిల్లాల విద్యుత్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభూ శ్రీదుర్గాపార్వతి సమేత నాగేశ్వరస్వామీ దేవస్థానంలో దసరా ఉత్సవాలు

కృష్ణాజిల్లా, ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి




స్వయంభూ శ్రీ దుర్గా పార్వతి సమేత నాగేశ్వర స్వామీ దేవస్థానంలో దసరా ఉత్సవాలు కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, పెద్దకళ్ళేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆశీయుజ శుద్ధ పాడ్యమి సోమవారం అనగా ది. 22-9-2025 నుండి ఆశ్వీయుజ శుద్ధ దశమి గురువారము అనగా ది. 2-10-2025 వరకు శ్రీదేవీ శరన్నవరాత్రి మహెూత్సవ ములు అత్యంత వైభముగా జరుపబడును ప్రతిరోజు శ్రీ నాగేశ్వర స్వామి వారికి అభిషేకములు శ్రీ అమ్మవార్లకు కుంకుమార్చనలు విశేషముగా జరుగును కావున భక్తులెల్లరూ శ్రీ స్వామివారిని శ్రీ అమ్మవార్లుని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి మరియు అమ్మవార్ల అనుగ్రహపాత్రులు కావలసినదిగా ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీ రామ వరప్రసాదరావు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా,ప్రసార మాద్యమాల ద్వారా తెలియచేశామన్నారు

## దసరా శరన్నవరాత్రుల ఉత్సవ వేడుకలు ఏర్పాట్లు సర్వం సిద్ధం

విజయవాడ, ఎల్లో సింగం

దసరా శరన్నవరాత్రుల ఉత్సవ వేడుకలు ఏర్పాట్లు సర్వం సిద్ధమని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. దసరా ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి లోపం లేకుండా విజయవాడ నగరపాలక సంస్థ తరఫున త్రాగునీరు సరఫరా, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, చెప్పుల స్టాండ్లు మరియు సామాన్లు భద్రపరచు ప్రదేశం సర్వం సిద్ధమని తెలిపారు. మౌలిక సదుపాయాలలో ఎటువంటి అవసరమైన వెంటనే కంట్రోల్ రూమ్ ద్వారా అందేటట్టు 24 గంటలు మూడు షిఫ్ట్ లలో సిబ్బంది పనిచేస్తారని, అంతేకాకుండా మోడల్ గెస్ట్ హౌస్ లో శాఖల సమన్వయంతో అక్కడ కూడా సిబ్బంది మరోవైపు పని చేయటానికి ఏర్పాట్లు చేశారని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు.

# జిందాల్ భూములు బదలాయింపు తక్షణమే ఆపండి

**- జీవో నెంబర్ 14 రద్దుచేసి చట్టం ప్రకారం నిర్వాసితులకు భూమి ఇవ్వండి**

**- ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ డిమాండ్**

శృంగవరపుకోట, బొడ్డవారఎల్లో సింగం

కంపెనీ కడతామని తీసుకున్న భూమిని కంపెనీ కట్టకుండా ఇతరులకు బదలాయించే చర్యలను ఆపి, నిర్వాసితుల నుంచి తీసుకున్న భూమిని తిరిగే నిర్వాసితులకు ఇవ్వండి, 14 రద్దుచేసి జిందాల్ నిర్వాసితులకు తాటిపూడి ఆయకట్టు రైతులకు న్యాయం చేయండి అని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ డిమాండ్ చేశారు ఆదివారం బొడ్డవరలో నిర్వాసితులతో మాట్లాడుతూ 93 రోజులుగా భూములు కోల్పోయిన దళిత గిరిజన జిందాల్ నిర్వాసిత రైతులు మోసానికి గురై మాకు న్యాయం చేయండి అని శాంతియుతంగా అడుగుతున్న ప్రభుత్వంగానే ప్రజాప్రతినిధులు గాని స్పందించకపోవడం విచారకరం అన్నారు ఆందోళన చేసిన వారందరూ నిరుపేదలైన దళితులు కాబట్టి, గిరిజనలు కాబట్టి ఎవరు స్పందించడం లేదన్నారు భారతదేశంలో ఉన్న చట్టాలు వీరికి పని చేయవా అని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ ఆవేదన వ్యక్తం చేశారు ఆదివారం బుడ్డవరలో పోరాటంలో ఉన్న జిందాల్ నిర్వాసితులను " మీరు దరఖాస్తులు ఇవ్వండి మీ సమస్య వెంటనే పరిష్కరిస్తామని ప్రకటించిన కలెక్టర్ గారు తీరా దరఖాస్తు ఇచ్చిన మరుసటిరోజే రెవిన్యూ సిబ్బంది రాతపూర్వకంగా ఇచ్చిన ఆ దరఖాస్తులను అర్ధాలే మార్చేసారని జగన్ అన్నారు జిందాల్ లో భూములు కోల్పోయిన దళిత గిరిజనులకు స్వతంత్ర ఫలాలతో పాటు, భారతదేశంలో ఉన్న చట్టాలు కూడా అమలు చేయడం జగన్ అన్నారు 18 ఏళ్లయినా భూమి తీసుకుని కంపెనీ కట్టని జిందాపై ఎటువంటి చర్య తీసుకోకపోగా , బ్రతుకుతెరువులేని నిర్వాసితుకు 2013 చట్టం అమలు చేయడం లేదు, 1994 పంచాయతీ రాజ్ చట్టం అమలు చేయడం లేదు అని అన్నారు జిందాల్ భూ సేకరణలో ఎటువంటి చట్టాలు అమలు చేయకుండా తీసుకున్న భూమిని వెంటనే భూముల కోల్పోయిన పేదలకు అప్పగించాలని కోరారు కంపెనీ కడతానని, ఆ కంపెనీలో భూమి కోల్పోయిన కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తానని, భూమి విలువకు సరి సమానమైన షేర్లు ఇస్తానని మోసగించిన జిందాల్ పై చర్యలు తీసుకోరు సరి కదా వారికి 93 రోజులుగా ప్రభుత్వమే పోలీసు రక్షణ ఇచ్చి గౌరవిస్తుంది అంటే ఈ స్వతంత్ర ఫలాలు పేదలకు దళిత గిరిజనులకు లేనట్టేనని, భారతదేశ చట్టాలు కూడా వీరికి అమలు




కావడం లేదని వాపోయారు ఎప్పటికైనా భూ నిర్వాసితులకు వారి భూమి వారి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు బొడ్డవర- తాటిపూడి రోడ్డును ఆనుకొని ఉన్న విలువైన భూములను జిందాల్ పరిశ్రమ పేరుతో దళిత,గిరిజనులను మాయ చేసి సేకరించిన భూములను ఇండస్ట్రియల్ రియల్ ఎస్టేట్ చేసుకునేందుకు జీవో నంబరు 14 తెచ్చి , ప్లాట్లుగా చేసి అమ్ముకునేందుకు సిద్ధపడటం చూస్తుంటే ఉద్దేశపూర్వకంగా జిందాల్ యాజమాన్యం నిరుపేదల నుంచి భూమి లాగేసుకుందని చల్లా జగన్ అన్నారు, కంపెనీ కట్టి ఆ కంపెనీలో మీకు మంచి భవిష్యత్ కల్పించి భూమి విలువకు సరి సమానమైన షేర్లు ఇస్తామని నమ్మించడమే కాకుండా పది రూపాయలు విలువ గల షేరుకు మూడు సంవత్సరాల్లో ?100 అవుతుందని రాతపూర్వకంగా రాసిచ్చి ఇప్పుడేమో అవేవీ పట్టించుకోకుండా ప్రభుత్వాలను పెద్దలను మచ్చిక చేసుకుని నిరాధారమైన పేదలను నట్టేట ముంచడం తగదన్నారు జందాలు భూములు చుట్టూ ఎన్నో అక్రమాలు జరిగాయి అన్న కంపెనీ కట్ట నందున నిర్వాసితుల భూమి వారికి వెంటనే అప్పగించాలని జగన్ డిమాండ్ చేశారు , పేదల భూమి పేదలకు ఇచ్చేవరకు దీర్ఘ కాలిక పోరాటానికి సిద్ధపడతామని జగన్ హెచ్చరించారు

## ఈనెల 24న చలో విశాఖ డైరీ కార్యక్రమం విజయవంతం చేయాలి

**జిల్లా రైతు సంఘం అధ్యక్షులు గాడి అప్పారావు**

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి :-

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం నిమ్మలపాలెం గ్రామపంచాయతీలో గల విశాఖ డైరీ పాల సేకరణ కేంద్రం వద్ద ఆదివారం ఉదయం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాడి అప్పారావు ఆధ్వర్యంలో ఈనెల 24వ తారీఖున పాల రైతులతో కలిసి చలో విశాఖ డైరీ గోడ పత్రికలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ డైరీ యాజమాన్యం పాడి రైతుల రక్తాన్ని పీల్చుకు తింటుందని పాలు పోసే ప్రతి రైతుకు లీటరుకు పది రూపాయలు ధరణి పెంచాలని పాడి పశువులకు ఉచిత బీమా వాటికి కావలసిన మందులను దానాను 75% రాయితీతో విశాఖ డైరీ యాజమాన్యమై చెల్లించాలని పాలు పోసే ప్రతి రైతుకు మూడు నెలలకు ఓసారి బోనస్ ఇవ్వాలని విశాఖ డైరీ అవినీతిపై వేసిన హౌస్ కమిటీ విచారణ పూర్తి చేసి దోషులను శిక్షించాలని డైరీ ఆస్తులు కాపాడాలని విశాఖ డైరీ పాల రైతులది కావున మన డైరీ ని అవినీతిపరుల నుండి కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు అనంతరం కొత్తవలస



మండలంలో గల నిమిత్తంనిమ్మలపాలెం బలగోట్టంసుంకరపాలెం కొత్త సుంకరపాలెం కొత్తూరుసాంబయ్యపాలెం నిడిగట్టు గనివాడ గేదెలవాన పాలెం కొంపలు ఉత్తరా పల్లి చిన్ని పాలెం 10గ్రామాలలో కరపత్రాలు పంచి ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గొంపకృష్ణమూర్తి అలాగే రైతులు గొంప శ్రీను బొబ్బర కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

## జిందాల్ కర్మాగారం తెరిచే వరకు పోరాటం ఆగదు

**టిఎన్టియుసి అధ్యక్షుడు లెంక శ్రీను**



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి :-

స్వర్గవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండల కేంద్రం నిమ్మలపాలెం గ్రామం వద్దగల జిందాల్ కర్మాగారం అక్రమంగా మూసివేయడంతో సుమారు 400 కుటుంబాలు రోడ్డున పడ్డాయని టి ఎన్ టి యు సి అధ్యక్షుడు లంక శ్రీను తెలిపారు ఇప్పటికే పలుమార్లు కార్మిక సంఘ నాయకులు కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపిన ఫలితం కనిపించకపోవడంతో పంచాయితీ రాష్ట్రం కార్మిక శాఖ మంత్రి అలానే దేశ కార్మిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెంతకు చేరిందని మరో మరో ఆదివారం జిందాల్ కర్మాగారం ప్రధాన ద్వారం వద్ద కార్మికులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిందాల్ యాజమాన్యం మొండి వైఖరిని వేడనాడి కర్మాగారంలో పనిచేస్తున్న 400 మంది కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని లేనియెడల కంపెనీ మూసివేసిన నాటినుండి లే ఆఫ్ ప్రకటించి కార్మికులకు వేతనం చెల్లించాలని పూర్తిగా కర్మాగారం తెరవని ఎడల ప్రతి ఒక్క కార్మికునికి నాలుగు లక్షల రూపాయల చొప్పున కంపెనీ యాజమాన్యం చెల్లించాలని అన్నారు యాజమాన్యం మొండివైఖరి విడనాడి కార్మికుల న్యాయం చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు

# నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి**

విజయనగరం, ఎల్లో సింగం

సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం - పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోను చెక్ చేసుకోవచ్చన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో అందజేస్తున్నామని, ఎండార్స్మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత



రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

## ప్రజావాణి రద్దు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లోసింగం సింగం



కొత్తగూడెం టౌన్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహించనుండటంతో, జిల్లా అధికారులంతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఈ కారణంగా రేపు (22-09-2025) జరగవలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి రేపు జిల్లా కార్యాలయానికి ప్రజావాణి కోసం దరఖాస్తులు ఇవ్వడానికి రాకూడదని కలెక్టర్ సూచించారు.

## బతుకమ్మ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

**మహిళా సోదరీమణులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ టౌన్. పూలను దేవతగా కొలిచే పండుగ బతుకమ్మ అని బతుకమ్మ పండుగ ప్రజల, మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ఔన్నత్యానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని అన్నారు. ఆడబిడ్డలకు ఆత్మగౌరవం పెంచే పండుగ అన్నారు. తొమ్మిది రోజులు మహిళా సోదరీమణులు బతుకమ్మ ఆటపాటలతో ఉత్సాహంగా,వైభవంగా ఆడి పాడాలని కొత్వాల అన్నారు.



# వాహనాల మెకానిక్లను ప్రభుత్వం ఆదుకోవాలి

- భీమా సౌకర్యం, సబ్సిడీ రుణాలు అందించాలి.
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్.కార్లు, ట్రాక్టర్లు, లారీ తదితర భారీ వాహనాల మెకానిక్లను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించాలని ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని కోరారు.లక్ష్మీదేవిపల్లి మండలం, పాలకేంద్రం ఏరియాలో ఆదివారం జరిగిన కొత్తగూడెం ఏరియా వాహన మెకానిక్ల యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశానికి అతిధిగా హాజరైన జమలయ్య మాట్లాడుతూ మెకానిక్లకు ఆదాయ భరోసా లేకపోవడంతో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని, పేదలైన మెకానిక్ కుటుంబాల కడుపునింపడం లేదన్నారు. రోజువారీగా వచ్చే అరకొర ఆదాయం పేదలైన మెకానిక్ కుటుంబాల కడుపునింపడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీల రాకతో ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నైపుణ్యత పెంచేందుకు ప్రభుత్వం ద్వారా ఉచిత శిక్షణతోపాటు ఆధునిక పరికరాల కొనుగోలుకు బ్యాంకులద్వారా వంద శాతం సబ్సిడీ రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా భీమా చెల్లించాలని, విధినిర్వహణలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షల సహాయం అయించాలని, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, కుటుంబాలకు ఉచిత విద్య, వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. నయమైన డిమాండ్ల పరిస్కారంకోసం దశలవారీ ఆందోళనలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ, సిపిఐ జిల్లా నాయకులు గెడ్డాడు నగేష్, వాసిరెడ్డి మురళి, దీటి లక్ష్మీపతి, ఎండి యూసుఫ్, తోట రాజు, యూనియన్ నాయకులు గౌస్, అంజిరెడ్డి, అన్వర్ ఖాన్, నాగబాబు, కృష్ణ, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దసరా నవరాత్రులకు ముస్తాబు అయిన పెద్దింట్లమ్మ తల్లి దేవాలయం

ఏలూరు జిల్లా కొల్లేటికోట ఎల్లో సింగం



దసరా నవరాత్రులకు ముస్తాబు అయిన పెద్దింట్లమ్మ తల్లి దేవాలయం కొల్లేటి కోటలో వెలిసిన పెద్దింట్లమ్మ దేవస్థానం లో దసరా నవరాత్రుల సందర్భంగా దేవాలయం నకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు,కలగకుండా అమ్మవారి దర్శనం, నిత్యాపూజా,ప్రత్యేక పూజకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని , భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తూ అందరిని ఆశీర్వదిస్తున్న పెద్దింట్లమ్మ తల్లి కి మొక్కుబడులు చెల్లించుకొనే భక్తులకు కూడా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన చర్యలు తీసుకొన్నామని,పెద్దింట్లమ్మ తల్లి అమ్మ వారి అనుగ్రహం,ఆశీస్సులు అందరికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు అందరికి దసరా నవరాత్రుల సందర్భముగా అమ్మవారి నిత్య పూజాది కార్యక్రమాలు ప్రసారమాధ్యమాలద్వారా,ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలియ చేసామని ఆలయ కార్య నిర్వాహణాధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలియచేసామన్నారు.భక్తులు అమ్మవారి పూజా కార్యక్రమం లో పాల్గొని తీర్ధ,ప్రసాదాలు తీసుకొని అమ్మ వారి అనుగ్రహానికి పాత్రులు కాగలరు కోరారు

# టిటిడి కాంట్రాక్ట్ సూపర్వైజర్స్ టెక్నీషియన్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

తిరుపతి సెప్టెంబర్ 21(ఎల్లో సింగం)



అధ్యక్షుడు: డి. పార్థసారధి రెడ్డి, ప్రధాన కార్యదర్శి, ఎన్. రఘు వర్కింగ్ ప్రెసిడెంట్ కే. త్యాగరాజులు కోశాధికారి ,వి.చెంగలరాయలుటీటీడీ కాంట్రాక్ట్ సూపర్వైజర్స్ %d% టెక్నీషియన్ యూనియన్ నూతన కమిటీని శుక్రవారం, శనివారం రెండు రోజులు పాటు యశోద నగర్ లోని సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి .బాలసుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిటిడిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై నిరంతరం సిఐటియు పోరాడుతుందన్నారు. సిఐటియు పోరాట ఫలితంగానే బస్సు పాసులు, ఈఎస్ఐ,పిఎఫ్, యూనిఫారం, లడ్డు, వడ, బ్రహ్మోత్సవ బహుమానం, జీతాలు పెంపు వంటివి సాధించుకున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పనిని ప్రవేశపెట్టడాన్ని కార్మికులను దోపిడీ చేయడమేనని, పని గంటలపెంపు విధానం రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. టిటిడిలో పని గంటల పెంపును తీసుకొస్తే సిఐటియు చూస్తూ ఊరుకోదు అన్నారు. రాత్రి వేళలో మహిళల కార్మికుల చేత పనిచేయించాలని చేసిన నిర్ణయాన్ని తప్పుపట్టారు. సూపర్వైజర్స్ %d% టెక్నీషియన్స్ సమస్యలపై టిటిడి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.టిటిడి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు టి. సుబ్రమణ్యం, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవ్ మాట్లాడుతూ సూపర్వైజర్లకు, టెక్నీషియన్లకు యాప్ సిస్టం ద్వారా పని భారంతోపాటు, ఒత్తిడి ఎక్కువ అవుతుందని అన్నారు. యాప్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, రెగ్యులరైజ్ చేయాలని, ఆగిపోయిన లడ్డు, వడ సౌకర్యాన్ని పునరుదించాలని, లడ్డు కార్డుతో పాటు, దర్శన సౌకర్యం కల్పించాలని టిటిడి యాజమాన్యాన్ని కోరారు. అనంతరం సూపర్వైజర్స్ %d% టెక్నీషియన్స్ నూతన కమిటీని 60 మందితో ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ ఎన్నిక. అధ్యక్షులు: డి. పార్థసారధి రెడ్డి. ప్రధాన కార్యదర్శి: ఎన్ .రఘు వర్కింగ్ ప్రెసిడెంట్: కే. త్యాగరాజులు కోశాధికారి:వి. చెంగలరాయలు ఉపాధ్యక్షులు. ఎన్. ఏకాంబరం, శరత్, ముని, త్యాగ, గురు సుబ్రహ్మణ్యం, దిలీప్, సుధాకర్ రెడ్డి, శివారెడ్డి, రమేష్, నాగరాజు సహాయ కార్యదర్శులు: నవీన్, కుమార్, వెంకటేష్, రమేష్, బాబురావు, సురేష్, చంద్రమ్మ, గిరి, నారాయణ, నరేంద్ర, కేశవులు తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.టి.సుబ్రమణ్యం గౌరవాధ్యక్షులు

# చంద్రగిరి లో సంవత్సరాలుగా ఉన్న వర్షపు నీటి సమస్యకు పరిష్కారం

చంద్రగిరి సెప్టెంబర్ 21(ఎల్లో సింగం)



చంద్రగిరిలో సుమారు 10 సంవత్సరాలు పైగా వెంకటంపేట వద్ద రోడ్లపైనే వర్షపు నీటి సమస్య తో ఇబ్బంది పడుతున్న వాహనదారులు గ్రామస్తులు. ఎన్నో సంవత్సరాలుగా అధికారులకు సమస్యను తెలియజేసినప్పటికీ ఎన్నడు పరిష్కార దిశగా చర్యలు చేపట్టలేదని ప్రభుత్వాలు , అధికారులుమారిన ప్రతిసారి సమస్యను తెలియజేస్తూనే ఉన్నామంటున్న గ్రామస్తులు. ఎట్టకేలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సమస్యకు పరిష్కారం చూపారని ఇటీవల వారం రోజుల క్రితం వర్షాలు కురుస్తున్నప్పటికీ వర్షపు నీరు రోడ్లపై రావడంలేదని తెలిపిన గ్రామస్తులు సమస్యను పరిష్కరించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ధన్యవాదములు తెలుపుతున్న గ్రామస్తులు వాహనదారులు.

# పిజిఆర్ఎస్ అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ లో నమోదు చేయవచ్చు

## జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి. ఆర్.ఎస్) లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ లో నమోదు చేయవ చ్చునని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి తెలి పారు. సమర్పించిన అర్జీల స్థాయిని 11 00 టోల్ ఫ్రీ నెంబరు కు ఫోన్ చేసి వివ రాలు తెలుసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు ఆది వారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు.జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి తెలి పారు. సమర్పించిన అర్జీల స్థాయిని 11 00 టోల్ ఫ్రీ నెంబరు కు ఫోన్ చేసి వివ రాలు తెలుసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు ఆది వారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలను సోమవారం స్వీక రించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజు ప్రజల నుంచి వినతులు స్వీకరించుట కు సెల్లార్ లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పా టు చేశామని ఆయన చెప్పారు. అర్జీ దారులు ..Meekosam.ap.gov.in... వెబ్ సైట్ లో అర్జీలు నమోదు చేసుకో వచ్చునని జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రె డ్డి పేర్కొన్నారు.అర్జీల నమోదు, నమో దైన అర్జీల స్థితి, దానికి సంబంధించిన సమాచారం తెలుసుకోవాలి అనే వారు 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేయవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# ప్రత్యేక ఆకర్షణగా ఎంగిలి పూల మొక్క బతుకమ్మ ను వినూత్నంగా తీర్చిదిద్దిన చిన్నారి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం టౌన్ .బతుకమ్మ సంబరాలు ఆదివారం ఉత్సాహంగా మొదలయ్యాయి. తెలంగాణసాంప్రదాయ పండుగ లోతొలిరోజు జరుపుకునే ఎంగిలి పూల మొక్క బతుకమ్మను ఈసారి ఒకచిన్నారి వినూత్నంగా తీర్చిదిద్దింది. కొత్తగూడెం సెయింట్ మేరీస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న ప్రకృతి హరిత దీక్షరాలు నైనిక రజువా సాధారణ పూలతో కాకుండా పర్యావరణానికి తోడ్పడే నూరు వరహాల మొక్కతో పాటు తంగేడు పువ్వులు ఉపయోగించి ప్రత్యేకమైన మొక్క బతుకమ్మను రూపొందించింది. ఈ కొత్త ఆలోచన కేవలం ఆకర్షణీయంగానే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిలిచింది. దేశ ప్రధాని మోడీ చే ప్రశంసలు పొందిన “మన్ కి బాత్” కే. ఎన్. రాజశేఖర్ అలియాస్ మొక్కల రాజశేఖర్ వద్ద ప్రకృతి హరిత దీక్ష తీసుకున్న నైనిక రూపొందించిన ఈ ప్రత్యేకమైన బతుకమ్మపై అందరినీ ఆకర్షించింది. చిన్నారి ఆలోచనకు ప్రశంసల వర్షం కురిసింది. ఈ బతుకమ్మ సంబరాల్లో నైనిక కుటుంబ సభ్యులు సంధ్య, ఝాన్సీరాణి, చిన్నారులు శాన్వి, వైశాలి, అనన్య, జాను, ఆర్యన్ తదితరులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in